TJ99 NEWS
అనుక్షణం జనం కోసం

WWW.TELUGUJYOTHIDAILY.IN
www.epaperteluguјyothidaily.in

PRGI NO TGTEL/25/A2223

# తెలుగు జ్యోతి

అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ..
అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న
తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు
నపత్రికలో పనిచేయుటకు అనుభవం,
ఆసక్తి గల వారికి అవకాశం కలదు.
కలిగినవారు సంప్రంచగలరు

సెల్ : 97009 59506

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 96 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | ఆదివారం 16 ఆగస్టు 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM

## 'వికసిత్ భారత్' వైపు

# అడుగులు



- ఎర్రకోటపై ఎగిరిన మువ్వన్నెల జెండా
- స్వదేశీ పరిజ్ఞానం, సాంస్కృతిక వైభవంతో సాగిన 80వ స్వాతంత్ర్య వేడుకలు
- ఎర్రకోటపై వరుసగా 13వ సారి మువ్వన్నెల జెండాను ఆవిష్కరించిన మోదీ
- 105 ఎంఎం లైట్ గన్స్‌తో 21 తుపాకుల వందనం..
- 'వందేమాతరం' ప్రత్యేక ఆలాపన
- సరస్సుల పేర్లతో అతిథుల బ్లాకులు.. 5 వేల మందికి ప్రత్యేక ఆహ్వానం
- సంప్రదాయ దుస్తుల్లో 1,500 మంది కళాకారుల రంగురంగుల సాంస్కృతిక ప్రదర్శనలు

న్యూఢిల్లీ

దేశ రాజధాని ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోట వేదికగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంబరాన్ని తాకాయి. జాతీయ గేయం 'వందేమాతరం' రూపుదిద్దుకుని 150 ఏళ్లు పూర్తవుతున్న శుభతరుణంలో ఈ ఏడాది వేడుకలు ప్రత్యేక చారిత్రక స్ఫూర్తిని సంతరించుకున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ వరుసగా 13వసారి మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి, త్రివిధ దళాలు మరియు ఢిల్లీ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. జాతీయ గీతం 'జనగణమన'తో






## అర్హులందరికీ రేషన్ కార్డులు.. నిరంతర ప్రక్రియ

- అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ప్రకటన
- ఇప్పటికే 16 లక్షల కొత్త కార్డులు జారీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
- ప్రతి వ్యక్తికి 6 కిలోల సన్న బియ్యం ఉచితంగా పంపిణీ
- స్మార్ట్ రేషన్ కార్డు కుటుంబానికి గౌరవం, భరోసా అని వ్యాఖ్యలు

హైదరాబాద్

రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తామని, ఇది నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం సంగారెడ్డిలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా 16 లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ చేసిందని, ఇది ఒక చారిత్రక ఘట్టమని అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. గతంలో ప్రజలకు నాణ్యత లేని దొడ్డు బియ్యాన్ని సరఫరా చేసేవారని, అయితే తమ ప్రభుత్వం రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లించి సన్న బియ్యాన్ని సేకరిస్తోందని తెలిపారు.

## జెన్-జీ, జెన్-ఆల్ఫా లేబుళ్లు పాశ్చాత్య ధోరణి



- మన బిడ్డలను కొడుకులు, కూతుళ్లు అని పిలుద్దాం : అసోం సీఎం హిమంత
- స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన హిమంత బిశ్వ శర్మ
- జెన్-జీ, జెన్-ఆల్ఫా వంటివి యూరోపియన్ సంస్కృతి నుంచి వచ్చాయని వెల్లడి
- యువత పాశ్చాత్య భావనల ప్రభావంలో పడొద్దని హితవు



## 22ఏ పేరుతో భారీ దోపిడీ

- నిషేధిత భూముల ముసుగులో భారీ దోపిడీ జరుగుతోందన్న బండి సంజయ్
- ఏకంగా 95 లక్షల ఎకరాలను నిషేధిత జాబితాలో ఎలా చేరుస్తారని ప్రశ్న
- ప్రభుత్వం వేలం వేసిన భూములను కూడా ఈ జాబితాలో చేరుస్తున్నారని విమర్శ

## తెలంగాణ ప్రభుత్వ ఒత్తిడితోనే..

# కులగణన

- తెలంగాణను ఆదర్శంగా తీసుకునే కేంద్రం జనగణనలో కులగణనను చేర్చింది
- త్వరలోనే ఆన్‌లైన్‌లో ప్రజావాణి... ఎక్కడి నుంచైనా అర్జీలు పంపవచ్చు
- విద్యాసంస్థల్లో వివక్ష నిర్మూలనకు త్వరలో రోహిత్ వేముల చట్టం
- సినీ కార్మికుల కోసం సంక్షేమ బోర్డు
- 2.5 లక్షల మందికి కొత్తగా పింఛన్లు
- మూసీ, ఫ్యూచర్ సిటీ నిర్వాసితులకు పరిహారం... త్వరలో నెక్స్‌ట్--జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ
- స్వాతంత్ర్య దినోత్సవం ప్రసంగంలో సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడి
- గోల్కొండ కోటపై జాతీయజెండాను ఆవిష్కరించిన సీఎం



హైదరాబాద్

'రాష్ట్రంలో కులగణన చేసి దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలిచింది. జనగణనలో కులగణన చే యాలన్న తెలంగాణ ఒత్తిడితోనే కేంద్రం కులగణనకు శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో చేసిన కులగణన నివేదికను కేంద్రానికి పంపించాం. దీనితో కేంద్రం కులగణన చేయాలని నిర్ణయం తీసుకోవడానికి దోహదపడింది. దేశంలోనే సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను పకడ్బందీగా నిర్వహించి కులాల వారీగా సామాజిక స్థితిగతులను వెల్లడించాం. 59 ఎస్సీ ఉపకులాలను మూడు గ్రూపులుగా వర్గీకరించి వ ర్గీకరణను అమలు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర



## శబరిమలలో చింగం మాస పూజల కలకల

- నేడు సాయంత్రం తెరుచుకోనున్న ఆలయ ద్వారాలు
- మలయాళ నూతన సంవత్సరం వేళ అయ్యప్ప స్వామి దివ్య దర్శనం..
- 21 వరకు ప్రత్యేక పూజలు, విస్తృత ఏర్పాట్లు చేసిన దేవస్థానం బోర్డు

## 'విశ్వగురు' లక్ష్యానికి శత్రు శక్తుల విఘాతం

- మోహన్ భగవత్ హెచ్చరిక
- స్వాతంత్ర్య పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత
- నాగ్‌పూర్ ఆర్ఎస్ఎస్ కేంద్ర స్థానంలో మువ్వన్నెల పతాకావిష్కరణ..
- స్వేచ్ఛను కాపాడుకోవడమే అసలైన విధి



# ఉజ్వల్ రికవరీ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



కాంగ్రెస్ మహిళా నేత శ్రీ॥ ఇందిరా శోభన్ గారు హాజరు

**తెలుగు జ్యోతి బస్త్ర 15 హిమాయత్ నగర్ :**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉజ్వల్ రికవరీ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్‌లో దేశభక్తి ఉట్టిపడేలా ప్రత్యేక స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీమతి ఇందిరా శోభన్ గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. స్వాతంత్ర్యం



యొక్క ప్రాముఖ్యత, సామాజిక బాధ్యతతో పాటు ఆరోగ్యకరమైన, బలమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరాన్ని ఆమె తన ప్రసంగంలో వివరించారు. ఉజ్వల్ రికవరీ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్లు డాక్టర్ మొయినుద్దీన్, డాక్టర్ సురేష్ కుమార్ ముఖ్య అతిథిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు "ఆరోగ్య స్వాతంత్ర్యం" ప్రాముఖ్యతను వివరించారు. శారీరక, మానసిక, సామాజిక ఆరోగ్యం కలిగి ఉండటమే ప్రతి వ్యక్తి స్వేచ్ఛగా, గౌరవప్రదమైన జీవితాన్ని గడపడానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రజనీకాంత్ గారు, కేంద్ర సిబ్బంది, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. సిబ్బంది ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని, బాధితులకు సహానుభూతితో కూడిన నాణ్యమైన పునరావాస సేవలను అందించేందుకు తమ నిబద్ధతను





వ్యక్తం చేశారు. దేశభక్తి, సానుకూల వాతావరణంలో కార్యక్రమం ముగిసింది. వ్యక్తులు, సమాజంలో ఆరోగ్యం, గౌరవం, స్వాతంత్ర్య భావనలను పెంపొందించేందుకు ఉజ్వల్ రికవరీ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్ తన కృషిని కొనసాగిస్తుందని నిర్వాహకులు తెలిపారు.

# త్యాగాల పునాదులపై స్వాతంత్ర్య సౌధం..

**గ్రామ స్వరాజ్యమే గాంధీజీ ఆకాంక్ష**
**వైసీపీ శ్రీకాకుళం పార్లమెంటరీ ఇంచార్జ్ తమ్మినేని సీతారాం**
**స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్న మాజీ సభాపతి**
**కలింగ భవన్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ**
**స్వాతంత్ర్యం హక్కు మాత్రమే కాదు..**
**త్యాగధనుల అమూల్య వారసత్వం**
**దేశ ఐక్యత,సమగ్రత పరిరక్షణ ప్రతి భారతీయుడి బాధ్యత**
**గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాకారం కావాలి**
**వైఎస్ జగన్ నాయకత్వంలోనే గ్రామ స్వరాజ్యశీ సాకారం**

**తెలుగు జ్యోతి న్యూస్ శ్రీకాకుళం :**

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఐక్యత,అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని ఏపీ మాజీ శాసనసభాపతి, శ్రీకాకుళం పార్లమెంటరీ పార్టీ ఇంచార్జ్ తమ్మినేని సీతారాం పిలుపునిచ్చారు.శనివారం శ్రీకాకుళం నగరంలోని కలింగ భవన్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి,అనంతరం ఆయన మాట్లాడారు.శతాబ్దాలుగా విదేశీ పాలకుల ఆధిపత్యాన్ని చవిచూసిన భారతదేశం ఎందరో మహనీయుల పోరాటం, త్యాగం,దేశభక్తి ఫలితంగా స్వాతంత్ర్యాన్ని సాధించిందని గుర్తుచేశారు.బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా మహాత్మా గాంధీ,అల్లూరి సీతారామరాజు,భగత్‌సింగ్, సుభాష్‌చంద్రబోస్ తదితర మహనీయులు సాగించిన పోరాటాలు దేశ చరిత్రలో చిరస్మరణీయమని పేర్కొన్నారు.స్వాతంత్ర్యం అనేది కేవలం మనకు లభించిన హక్కు కాదని.. త్యాగధనుల రక్తంతో మనకు అందిన అమూల్యమైన వారసత్వమని అన్నారు.ఆ వారసత్వాన్ని కాపాడుతూ దేశ సమగ్రత,సామాజిక సమానత్వం,ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడం ప్రతి భారతీయుడి బాధ్యతగా పేర్కొన్నారు.మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాకారం కావాల్సిన అవసరం నేటికీ ఉందని తమ్మినేని



సీతారాం అన్నారు.అట్టడుగు వర్గాల అభ్యున్నతి, గ్రామీణ ప్రజల సాధికారత,సంక్షేమం,సమాన అవకాశాలే నిజమైన స్వాతంత్ర్యానికి ప్రతిరూపాలని పేర్కొన్నారు.గాంధీజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లే దిశగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోనే గ్రామ స్వరాజ్య లక్ష్యం మరింత బలంగా సాకారమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగం, సంక్షేమ రంగాల్లో మరింత పురోగతి సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ఏ ప్రభుత్వ హయాంలో ఈ మూడు రంగాల్లో ఎంతెంత అభివృద్ధి జరిగిందనే విషయంపై, విశ్లేషణ జరగవలసిన ఆవశ్యకత ఉందన్నారు.స్వాతంత్ర్య దినోత్సవం మనలో దేశభక్తిని మాత్రమే కాదు..దేశం పట్ల బాధ్యతను కూడా మేల్కొలపాలని ఆయన సందేశమిచ్చారు.కుల, మత, ప్రాంత భేదాలకు అతీతంగా భారతీయులంతా ఐక్యంగా నిలిచి దేశ ప్రగతికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏం ఎల్ సి దువ్వాడ శ్రీనివాస్ మరియు కళింగ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# భూవివాదంలో దాడి ఆరోపణలు..







**కేసు నమోదు చేయడంలో పోలీసుల జాప్యంపై బాధితుడి ఆవేదన**
**మహబూబ్‌నగర్ జిల్లా, నవాబుపేట మండలం, చౌడూర్ గ్రామం:**

చౌడూర్ గ్రామంలో భూ వివాదం నేపథ్యంలో తనపై దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారని వడ్ల వెంకటేష్ ఆరోపించారు. తన ఫిర్యాదుపై పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేయడంలో ఎస్ఐ స్పందించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల ప్రకారం.. చౌడూర్ గ్రామంలోని సర్వే నంబర్ 259/ఈ భూమికి సంబంధించి వడ్ల నరసింహులు కుమారులు వడ్ల రామలింగం, వడ్ల బిచ్చయ్య, వడ్ల సత్యనారాయణలకు భూమిని మూడు భాగాలుగా విభజించినట్లు బాధితుడి వర్గం చెబుతోంది. ఈ భూమి విషయంలో కొంతకాలంగా వివాదం కొనసాగుతున్నట్లు సమాచారం. తనకు సంబంధించిన పొలంలో సాగు పనులు చేసుకుంటుండగా వడ్ల సత్యనారాయణ, వడ్ల రాజు, వడ్ల కార్తిక్, శివ, వడ్ల నరసింహులు తదితరులు తనపై దాడి చేశారని వడ్ల వెంకటేష్ ఆరోపించారు. ఈ ఘటనపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లినా, ఇప్పటివరకు ఎఫ్ఐఆర్ నమోదు కాలేదని తెలిపారు. దాదాపు పది రోజులుగా పోలీస్‌స్టేషన్ చుట్టూ తిరుగుతున్నప్పటికీ, "వస్తాను.. చూస్తాను" అంటూ ఎస్ఐ స్పందించకుండా జాప్యం చేస్తున్నారని వెంకటేష్ ఆరోపిం చారు. అంతేకాకుండా, అవతలి వర్గంతో పోలీసులు కుమ్మక్కయ్యారనే అనుమానం తనకు ఉందని,



అయితే దీనిపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని ఆయన కోరుతున్నారు. తనపై జరిగిన దాడిపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, ఫిర్యాదును స్వీకరించి చట్టప్రకారం కేసు నమోదు చేయాలని బాధితుడు పోలీసు ఉన్నతాధికారులను కోరారు. ఈ ఆరోపణలపై పోలీసుల అధికారిక స్పందన వెలువడాల్సి ఉంది. గమనిక: పై కథనంలోని దాడి, పోలీసుల నిర్లక్ష్యం, కుమ్మక్కు వంటి అంశాలు బాధితుడు చేసిన ఆరోపణల ఆధారంగా మాత్రమే పొందుపరచబడ్డాయి. అధికారుల వివరణ లభించిన తర్వాత కథనాన్ని మరింత స్పష్టంగా నవీకరించవచ్చు.

## మోమిన్‌కలాన్ గ్రామంలో ఘనంగా 15 ఆగస్టు వేడుకలు

**వికారాబాద్ జిల్లా బ్యూరో వి వెంకటేష చారి**
**తెలుగు జ్యోతి న్యూస్**



మోమిన్‌కలాన్ గ్రామంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.గ్రామ పెద్దల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ దేశ ఐక్యత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్తులంతా ఉత్సాహంగా పాల్గొనడంతో మోమిన్‌కలాన్ గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి వాతావరణంలో ఘనంగా జరిగాయి.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



**బాగా చదువుకోండి.. మీ వెంట నేనుంటా: సీజీఆర్**

గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.బాగా చదువుకోండి.. మీ వెంట నేనుంటా. జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు కష్టపడాలి. చదువులో ముందుండే విద్యార్థులకు నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తాను" అని గోవర్ధన్ రెడ్డి అన్నారు.విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ ప్రతిభ కనబరచాలని సూచించారు. ప్రతి విద్యార్థి తన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గర్వపడేలా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.విద్యార్థుల భవిష్యత్‌కు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సీజీఆర్ ట్రస్ట్ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన తెలిపారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, వారి లక్ష్య సాధనకు అండగా నిలవడమే తన ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాపిరెడ్డినగర్ ప్రజ్ఞ హైస్కూల్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**దేశభక్తి నినాదాలతో మార్మోగిన పాఠశాల ప్రాంగణం**

**తెలుగు జ్యోతి బస్త్ర 15 కూకట్‌పల్లి :-**

పాపిరెడ్డినగర్‌లోని ప్రజ్ఞ హైస్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు ఓట్ల చంద్రారెడ్డి, అస్బెస్టాస్ కాలనీ అధ్యక్షుడు నరేష్, హనుమాన్ నగర్ సీనియర్ నాయకులు విఠల్, మహేష్ గౌడ్, ప్రజ్ఞ హైస్కూల్ వైస్ ప్రిన్సిపల్ ప్రీతమ్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం కేవలం వేడుకలకు పరిమితం కాకుండా దేశం పట్ల ప్రతి పౌరుడి బాధ్యతను గుర్తుచేసే రోజని అన్నారు. విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే దేశభక్తి, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, సేవాభావం పెంపొందించాలని సూచించారు. విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, వారి ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాలని కార్యక్రమంలో పిలుపునిచ్చారు. జాతీయ జెండాలు, దేశభక్తి నినాదాలతో ప్రజ్ఞ హైస్కూల్ ప్రాంగణం సందడిగా మారింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

## జాతీయ జెండా ఎగరవేసిన అంబేద్కర్ సంఘం

**నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి ఆగస్టు 15**



నిజాంపేట సర్కిల్ నిజాంపేట్ అంబేద్కర్ విగ్రహం దగ్గర జాతీయ జెండా ఎగరవేసిన అంబేద్కర్ సంఘం నాయకులు. ఈ కార్యక్రమంలో టి. నర్సింగరావు, బాలకృష్ణ, రవి, ప్రేమ్ కుమార్, సన్నీ, సురేందర్, ప్రేమ్ కుమార్, యాదగిరి ,తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జ్యోతి అనుక్షణం జనం కోసం జాతీయ దినపత్రిక


# చర్ల గోపులారంలో 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.



ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు గ్లాసులు ,ప్లేట్స్ పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ జి మహేశ్వరి సతీష్.
పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు మరియు గ్రామస్తులకు పండ్లు పంపిణీ చేసిన డాక్టర్ ప్రొఫెసర్ నెహెమ్యా రాజరత్నం.
విద్యార్థిని విద్యార్థుల చేత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, అంగన్వాడి టీచర్ ,పి అనసూయ.
క్రీడా పోటీలలో గెలిచిన వారికి ప్రజెంటేషన్ డిస్ట్రిబ్యూషన్ చేసిన సర్పంచ్ ,జి మహేశ్వరి సతీష్, ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్.

తెలుగు జ్యోతి దినూపత్రిక
సంగారెడ్డి ప్రతినిధి, డీ ప్రేమ్.





సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం చర్ల గోపులారం గ్రామ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో ఈరోజు 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.
గ్రామ పుర విధుల గుండా ర్యాలీ నిర్వహించిన విద్యార్థిని, విద్యార్థులు, గ్రామ ప్రజలు ,ప్రజా ప్రతినిధులు ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యాలయం ముందు గ్రామ సర్పంచ్ జి. మహేశ్వరి సతీష్ జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సంఘం సభ్యులు, అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ జెండా ఆవిష్కరించినారు. తదనంతరం ర్యాలీగా బయలుదేరి చెర్ల గోపులారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పాఠశాల ఆవరణలో సమావేశం ఏర్పాటు చేసి క్రీడల్లో గెలిచిన వారికి గిఫ్ట్ డిస్ట్రిబ్యూషన్ చేసినారు. విద్యార్థిని విద్యార్థుల చేత సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జి మహేశ్వరి సతీష్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు సుమారు 50 మంది విద్యార్థులకు ప్లేట్స్ మరియు గ్లాసులు పంపిణీ చేసినారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జి మహేశ్వరి సతీష్, పంచాయతీ కార్యదర్శి ప్రమీల, ఉప సర్పంచ్ జీ పుణ్యమ్మ రాములు యాదవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, ఉపాధ్యాయురాలు పద్మ, అంగన్వాడి టీచర్ పి అనసూయ, అంగన్వాడి ఆయాలు, పంచాయతీ సభ్యులు పాల్గొన్నారు. పంచాయతీ మాజీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు మాజీ సర్పంచ్ పి రత్నయ్య, గ్రామ యువజన సంఘం నాయకులు, పంచాయతీ సిబ్బంది, మహిళా సోదరిమణులు, యువకులు, గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ స్వాతంత్ర సమరంలో ఎంతోమంది త్యాగాల ఫలితంగా మన భారతదేశానికి స్వాగతం లభించిందని తెలియజేశారు.

## పాపిరెడ్డినగర్ ప్రజ్ఞ హైస్కూల్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




దేశభక్తి నినాదాలతో మార్మోగిన పాఠశాల ప్రాంగణం

కూకట్‌పల్లి ఆగస్టు 15 తెలుగు జ్యోతి:-

పాపిరెడ్డినగర్‌లోని ప్రజ్ఞ హైస్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు ఓట్ల చంద్రారెడ్డి, అస్బెస్టాస్ కాలనీ అధ్యక్షుడు నరేష్, హనుమాన్ నగర్ సీనియర్ నాయకులు విఠల్, మహేష్ గౌడ్, ప్రజ్ఞ హైస్కూల్ వైస్ ప్రిన్సిపల్ ప్రీతమ్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం కేవలం వేడుకలకు పరిమితం కాకుండా దేశం పట్ల ప్రతి పౌరుడి బాధ్యతను గుర్తుచేసే రోజని అన్నారు. విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే దేశభక్తి, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, సేవాభావం పెంపొందించాలని సూచించారు.విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, వారి ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాలని కార్యక్రమంలో పిలుపునిచ్చారు.జాతీయ జెండాలు, దేశభక్తి నినాదాలతో ప్రజ్ఞ హైస్కూల్ ప్రాంగణం సందడిగా మారింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

# అక్రమ అరెస్టులు నన్ను ఆపలేవు, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి.







ప్రజా సమస్యల పరిష్కారమే మా లక్ష్యం ముందస్తు అరెస్టులతో ప్రతిపక్షాల గొంతు నొక్కలేరు.
ముఖ్యమంత్రి పర్యటన పేరుతో,
బి ఆర్ ఎస్ నాయకులను అరెస్టు చేయడం.
ప్రజా ప్రతినిధులకు ప్రశ్నించే స్వేచ్ఛ లేదా?
మున్సిపల్ చైర్మన్ చిన్న పావని కుమార్ గౌడ్.

తెలుగు జ్యోతి దినపత్రిక 15 ఆగస్టు
సంగారెడ్డి ప్రతినిధి, డీ ప్రేమ్.

సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి, పట్టణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సంగారెడ్డి జిల్లాలో పర్యటించిన నేపథ్యంలో గుమ్మడిదల మండలానికి చెందిన ప్రజా ప్రతినిధులను, నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడానికి ఆ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న నాయకులను ముందస్తు అరెస్టుల పేరుతో నిర్బంధించడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**అక్రమ అరెస్టులు నన్ను ఆపలేవు ( సిజిఆర్ )గోవర్ధన్ రెడ్డి.**

అక్రమ అరెస్టులతో తనను ఆపలేరని ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్షమని బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఉమ్మడి మండలాల్లోని సుదీర్ఘ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ప్రకటన విడుదల చేసిన తనను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం ప్రతిపక్షంగా తమ బాధ్యత అనే (సి జి ఆర్ )అన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించిన ప్రతిసారి ముందస్తు అరెస్టులు చేయడం ద్వారా ప్రతిపక్షాల గొంతును నొక్కలేరని స్పష్టం చేశారు. నాయకులను నిర్బంధించినంత మాత్రాన ప్రజల్లో ఉన్న ఆగ్రహాన్ని ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపించడం సాధ్యం కాదని హెచ్చరించారు. ప్రభుత్వం పక్ష సాధింపు రాజకీయాలను పక్కనపెట్టి ప్రజా సమస్యల పరిష్కారం పై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.

**ముందస్తు అరెస్టులను ఖండిస్తున్నాం కుమార్ గౌడ్.**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంగారెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా గుమ్మడిదల మండలంలోని బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులను నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించడానికి గుమ్మడిదలా మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు అవిశెట్టి రాజశేఖర్, మేడిపల్లి మురళి సురభి కుమార్ గౌడ్, బి సంజీవరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఫయాజ్, నాయకులు సారెడ్డి వెంకట్రాంరెడ్డి, తుపాకుల రాజు, ఆకుల రాజు ,సత్యనారాయణ, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, చెన్నం శెట్టి సూర్యనారాయణ, మద్ది శేఖర్ రెడ్డి, చప్పటి మహేష్, మున్సిపాలిటీ మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తలు అక్రమ అరెస్టులను ఖండిస్తూ ప్రభుత్వంపై తమ వ్యక్తిగతను తెలియజేశారు.

## సెయింట్ పీటర్స్ ఇంజనీరింగ్ కాలేజీలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

తెలుగు జ్యోతి హైదరాబాద్, ఆగస్టు 15:




సెయింట్ పీటర్స్ ఇంజనీరింగ్ కాలేజీలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలేజీ సెక్రటరీ టీ.వి. రెడ్డి గారు, డైరెక్టర్లు సరోజా రెడ్డి గారు, అనురాగ్ రెడ్డి గారు ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ డా. కె. వెంకట రావు గారు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ దేశభక్తి, క్రమశిక్షణ, సమాజ సేవ, బాధ్యతాయుత పౌరసత్వం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు వివిధ ప్రదర్శనల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కార్యక్రమంలో సందేశం ఇచ్చారు.కాలేజీ అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## బోనకల్ లో వైభవంగా 'ఇందిరమ్మ ఇల్లు' ప్రారంభోత్సవం..

లబ్ధిదారులకు ఇల్లు అందజేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు..
నూతన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన: బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరరావు, మాజీ అధ్యక్షులు గాలి దుర్గారావు...

బోనకల్ ఖమ్మం జిల్లా ఆగస్టు 15 తెలుగు జ్యోతి ప్రతినిధి:

బోనకల్ మండల కేంద్రంలో శనివారం నాడు ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.బోనకల్ లో అంతోటి నాగయ్య, నాగమణి దంపతులు ఎంతో ప్రేమతో, శ్రమించి నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని కాంగ్రెస్ పార్టీ బోనకల్ మండల అధ్యక్షుడు కర్నాటి రామకోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు కలిసి ముఖ్య అతిథులుగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు.?ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పేదలకు సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని, ప్రతి అర్హుడికి సంక్షేమ ఫలాలు అందేలా చూస్తామని తెలిపారు. కష్టపడి ఇల్లు నిర్మించుకున్న అంతోటి నాగయ్య కుటుంబానికి ఈ సందర్భంగా వారు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ ప్రారంభోత్సవ వేడుకలో పలువురు కాంగ్రెస్ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.?బోనకల్ మండలం మాజీ జెడ్పీటీసీ సుధీర్ బాబు,?బోనకల్ మాజీ గ్రామ అధ్యక్షుడు తోటపల్లి స్వామి, రావినూతల గ్రామ సర్పంచ్ బద్రు నాయక్, బిపి నాయక్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు జనప్రియ,అంతోటి వెంకటేశ్వర్లు, వార్డ్ నెంబర్ పోటు వెంకటేశ్వర్లు,మాజీ వార్డు మెంబర్ ప్రభావతి ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# చిరునోముల జడ్పీహెచ్ఎస్‌లో మిన్నంటిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు!...

ముువ్వన్నెల జెండాను ఆవిష్కరించిన ప్రధానోపాధ్యాయులు ఎస్. దుర్గాప్రసాద్...
దేశభక్తి ఉప్పొంగిన వేడుకలు..కంటికి రెప్పలా అలరించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు...

బోనకల్ ఖమ్మం జిల్లా ఆగస్టు 15 తెలుగు జ్యోతి ప్రతినిధి:





ఖమ్మం జిల్లా బోనకల్ మండల పరిధిలోని చిరునోముల గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా,ఉత్సాహభరిత వాతావరణంలో మిన్నంటాయి. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఈ వేడుకలకు దేశభక్తి స్ఫూర్తితో పాఠశాల ఆవరణ అంతా పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.?ఈ వేడుకలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. దుర్గాప్రసాద్ అధ్యక్షత వహించగా, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

**త్రివర్ణ పతాకావిష్కరణ -- గౌరవ వందనం..**

కార్యక్రమంలో భాగంగా పాఠశాల హెచ్ఎం ఎస్. దుర్గాప్రసాద్ జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు అద్భుతమైన క్రమశిక్షణతో ప్రదర్శించిన గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు.ఈ సందర్భంగా హెచ్ఎం దుర్గాప్రసాద్ మాట్లాడుతూ "మన దేశ స్వాతంత్ర్య పోరాటంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా త్యాగం చేసిన అమరవీరులు, మహనీయుల సేవలను స్మరించుకోవడం ప్రతి భారతీయ పౌరుడి ప్రాథమిక బాధ్యత. నేటి విద్యార్థులే రేపటి భారత పౌరులు.విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే క్రమశిక్షణ, సమయపాలన మరియు జాతీయ భావాన్ని అలవర్చుకోవాలి. బాగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి, పాఠశాలకు, తల్లిదండ్రులకు మరియు కన్నభూమికి మంచి పేరు తీసుకురావాలి" అని పిలుపునిచ్చారు.





**అన్ని రంగాల్లో రాణించాలి: సర్పంచ్ అనుమోలు చంద్రకళ..**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ అనుమోలు చంద్రకళ మాట్లాడుతూ --- గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో అద్భుతమైన ప్రతిభ దాగి ఉందన్నారు. విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా క్రీడలు, సాంస్కృతిక మరియు శాస్త్ర సాంకేతిక రంగాల్లో కూడా రాణించాలని ఆకాంక్షించారు. పాఠశాల సమగ్ర అభివృద్ధికి మరియు మౌలిక వసతుల కల్పనకు తమ పంచాయతీ తరపున ఎల్లప్పుడూ పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.?

**అలరించిన విద్యార్థుల ఉపన్యాసాలు ఢ నృత్య ప్రదర్శనలు..**

జెండా ఆవిష్కరణ అనంతరం విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల చరిత్ర, దేశ ప్రగతిపై ధారాళంగా మాట్లాడిన ఉపన్యాసాలు సభలో ఉన్న ప్రతి ఒక్కరినీ ఆకట్టుకున్నాయి. ఆ తర్వాత విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గేయాల నృత్యాలు (డాన్స్ ప్రోగ్రామ్స్) వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.విద్యార్థుల ప్రతిభను చూసి గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు కరతాళ ధ్వనులతో అభినందించారు.ఈ వేడుకల్లో పాఠశాల ఇంచార్జ్ ఎస్.కే. ముంతాజ్ బేగం, గ్రామ ఉప సర్పంచ్ నిమ్మతోట రఘు, ప్రముఖ నాయకులు అనుమోలు వెంకటేష్, మహిళా కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి చిర్ర ఆదిలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామ పెద్దలు విశేష సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులందరికీ మిఠాయిలు పంపిణీ చేసి, సంబరాలను ఘనంగా ముగించారు.

# చేగూర్, వెంకమ్మగూడలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు స్ఫూర్తిదాయకం: సర్పంచ్‌లు మంకాల శ్రీశైలం, గొర్లపల్లి అశోక్**

షాద్‌నగర్ ప్రతినిధి, ఆగస్టు 15 (తెలుగు జ్యోతి):

నందిగామ మండల పరిధిలోని చేగూర్, వెంకమ్మగూడ గ్రామాల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల ఆవరణల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో దేశభక్తి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వేడుకలు నిర్వహించారు.

**చేగూర్‌లో ఘనంగా వేడుకలు**

చేగూర్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ మంకాల శ్రీశైలం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సర్పంచ్ మంకాల శ్రీశైలం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. వారి త్యాగాల ఫలితంగానే దేశ ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, యువత దేశ అభివృద్ధిలో చురుకుగా భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ పసుల బుచ్చయ్య, ఉపసర్పంచ్ ఆవుల శివశంకర్, వార్డు సభ్యులు మాన్క స్వాతి, కావాలి అర్చన, ఎం. భాస్కర్ గౌడ్, సోలిపేట్ విఘ్నేశ్వరి,



మహమ్మద్ ఖాలేద్, పబ్బే శేఖర్, తొంట పూజిత, గుఱుగుర్తి రాజశేఖర్, భీమ్‌రెడ్డి రాయపరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్లు అన్నారం నరసింహ గౌడ్, గుండాల సాములయ్య, పబ్బే శ్రీశైలం, చేగూర్ మాజీ సింగిల్ విండో డైరెక్టర్ సిఐటి మల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నవీన్ యాదవ్, గ్రామ పంచాయతీ కారోబార్ భీమేష్, మాజీ వార్డు సభ్యులు, మాజీ డైరెక్టర్లు, గ్రామ పెద్దలు, మహిళలు, అంగన్‌వాడీ టీచర్లు, శివనీల మంజుల, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పబ్బే సుధాకర్, విద్యార్థులు, విద్యార్థినులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

**వెంకమ్మగూడలో జాతీయ జెండా ఆవిష్కరణ**

వెంకమ్మగూడ గ్రామంలో సర్పంచ్ గొర్లపల్లి అశోక్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ గొర్లపల్లి అశోక్ జాతీయ జెండాను ఆవిష్కరించి, అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గొర్లపల్లి అశోక్ మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలు,



పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, సమాజ ప్రగతిలో భాగస్వాములు కావాలని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుయ్యని రజినిత వీరేందర్ గౌడ్, చేగూర్ సింగిల్ విండో డైరెక్టర్ గుండాల సాములయ్య, ఉపసర్పంచ్ వడ్డే యాదయ్య, వార్డు సభ్యులు చిర్ర నరసింహ, గుండాల శ్రీనివాస్, మొగిల్లిగిద్ద మీనా అశోక్ గౌడ్, తిగాపురం సునీత, గొర్లపల్లి స్వప్న విజయ్, ఎర్ర మొల జగన్, గుండాల మనీలా, మాజీ వార్డు సభ్యులు బుయ్యని వేణుగోపాల్ గౌడ్, కుమ్మరి దేవప్ప, వడ్డే శ్రీనివాస్, నరసింహ, బుయ్యని వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వడ్డే శీను, తాలూకా యూత్ ఉపాధ్యక్షుడు గుండాల అనిల్, వడ్డే అంజయ్య, గుండాల మల్లేష్, మొగిలిగిద్ద దేవేందర్ గౌడ్, గుండాల శేఖర్, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సాహిత్య రంగాన "ముష్టికుంట్ల" పేరు నిలిపిన కొమ్ము రవి - కవిత్వాన్ని ఆనందించిన గ్రామ పెద్దలు...






**యువ కవి కొమ్ము రవి సమాజానికి మార్గదర్శి: సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు...**

**రూ. 5,000 నగదు బహుమతి అందజేత...**

బోనకల్ ఖమ్మం జిల్లా ఆగస్టు 15 తెలుగు జ్యోతి ప్రతినిధి:

ముష్టికుంట్ల స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఎంతో ఉత్సాహభరితమైన వాతావరణంలో వైభవంగా జరిగాయి. ఈ వేడుకల సందర్భంగా ఇటీవల రాజమహేంద్రవరంలోని గోదావరి గ్లోబల్ యూనివర్సిటీలో అత్యంత ఘనంగా నిర్వహించిన 7వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభల్లో విశేష ప్రతిభ కనబరిచిన ముష్టికుంట్ల గ్రామానికి చెందిన యువ కవి కొమ్ము రవిని గ్రామ సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు శాలువాతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయనకు గౌరవ సూచకంగా రూ. 5,000 (ఐదు వేల రూపాయల) చెక్కును అందజేశారు.

**మన ప్రాంతానికి గర్వకారణం:? సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు...**

"మన ప్రాంతానికి చెందిన ఒక సాధారణ యువ కవి జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవడం ముష్టికుంట్ల గ్రామ ప్రజలందరికీ ఎంతో గర్వకారణం. కొమ్ము రవి కలం నుండి జాలువారిన సాహిత్యం సమాజ చైతన్యానికి, వికాసానికి ఎంతగానో తోడ్పడింది. వారి సాహితీ ప్రస్థానం రాబోయే తరాల యువ కవులకు గొప్ప మార్గదర్శకంగా నిలుస్తుంది."?ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు, నాయకులు మరియు పంచాయతీ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కవి రవిని అభినందించారు. కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు బోయినపల్లి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి కృష్ణ చైతన్య, ఉప సర్పంచ్ అమిరేసి సీతయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బంధం నాగేశ్వరరావు, మైనార్టీ అధ్యక్షులు షాజహాన్, జాన్మియా, ముస్తఫా. మహిళా అధ్యక్షురాలు ప్రమీల, నాగలక్ష్మిలతో పాటు వార్డ్ మెంబర్లు పిల్లలమర్రి సీతా మహాలక్ష్మి, చాంద్ పాషా, నవీన్ యాదవ్. మాజీ సర్పంచులు కొంగర వెంకటనారాయణ, కొమ్ము శంకర్, హసన్, అలాగే కొట్ట వినయ్, నరేంద్ర తదితర గ్రామ నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జనోల అనిల్ కుమార్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

నిజాంపేట్ తెలుగు జ్యోతి ఆగస్టు 15



నిజాంపేట్ సర్కిల్ బండారి లేఔట్ రాజీవ్ గృహకల్ప జనోల అనిల్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ , నిజాంపేట సర్కిల్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, బిఆర్ఎస్ పార్టీ ఆర్గనైజర్ సాంబ శివ రెడ్డి కాలువతో సత్కరించి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాకు భౌతికంగా , మానసికంగా ధైర్యాన్ని నింపారని మీరు చూపించిన ఈ ఆత్మీయతను, ప్రేమను, అభిమానాన్ని నేను ఎప్పటికీ మరచిపోలేనన్నారు. ఈ కార్యక్రమంలో 33వ డివిజన్ మాజీ అధ్యక్షుడు అరిగే ముత్యాలు ముదిరాజ్ తదితర బిఆర్ఎస్ నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## కొత్తూరులో జాతీయ జెండా ఎగరవేసిన తాజా మాజీ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్




కొత్తూరు, ఆగస్టు 15 (తెలుగు జ్యోతి):

ఎంతోమంది మహానీయుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని 9వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలోని పెంజర్ల బైపాస్ వద్ద మాదారం నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తాజా మాజీ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకో వాలని, దేశ అభివృద్ధికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు అనిత శ్రీనివాస్ గౌడ్, సోమ్లా నాయక్, టీఆర్ఎస్ నాయకులు మోర జనార్దన్ రెడ్డి, పేపర్ యాదయ్య గౌడ్, కొండరెడ్డి విష్ణుమూర్తి, వెంకటేష్ ముదిరాజ్, రవి నాయక్, శ్రీను ముదిరాజ్, మిర్చి బండి చాంద్ ఎండీ యాసీన్, తదితరులతో పాటు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ భవన్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

తెలుగు జ్యోతి న్యూస్ కుత్బుల్లాపూర్ : ఆగస్టు 15



హైదరాబాద్: టీఆర్ఎస్ భవన్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) నాయకురాలు కవితక్క ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు పరస్పరం స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. మహాత్మా గాంధీతో పాటు ఎందరో మహనీయుల పోరాటాలు, త్యాగాల ఫలితంగానే నేడు దేశ ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, దేశ ఐక్యత, సమగ్రత, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమం కోసం సమష్టిగా పనిచేయాలని నాయకులు ఆకాంక్షించారు.

**దేశభక్తి నినాదాలతో టీఆర్ఎస్ భవన్**

జాతీయ పతాకావిష్కరణ అనంతరం టీఆర్ఎస్ భవన్‌లో దేశభక్తి నినాదాలు మార్మోగాయి. నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎత్తరి మారయ్య, రెడ్డబోయిన లవీర్ యాదవ్, రాజలింగం, సాత్విక రెడ్డి, శీలం వీరేందర్, సీతారాం, శ్రీనివాస్ యాదవ్, ఎల్.పీ. రాజు, యండమూరి రాజు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. దేశ స్వాతంత్ర్య స్ఫూర్తిని కొనసాగిస్తూ యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ఎల్లప్పుడూ గౌరవించాలని ఈ సందర్భంగా నాయకులు కోరారు. టీఆర్ఎస్ భవన్‌లో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ముగిశాయి.

## కైసర్‌నగర్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



తెలుగు జ్యోతి న్యూస్ కైసర్ నగర్ : ఆగస్టు 15

కుత్బుల్లాపూర్: నియోజకవర్గంలోని కైసర్‌నగర్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా 277వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ షఫీ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధులు చేసిన పోరాటాలు, త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వతంత్ర భారతదేశంలో స్వేచ్ఛగా జీవిస్తున్నామని అన్నారు. మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ తదితర అనేక మంది మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాలని, దేశ భవిష్యత్తు కోసం యువత బాధ్యతగా వ్యవహరించాలని ఆయన అన్నారు. దేశ సమైక్యత, అభివృద్ధి, సౌభ్రాతృత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ గౌస్ పాషా, ముఫ్తీ ఇజార్ ఖాస్మీ, జీహెచ్ఎంసీ కోఆర్డినేటర్ ఫరీన్ ఖాన్, ఎండీ అజీమ్ సుల్తాన్ షేక్, ఎండీ ఆసిఫ్, ఎండీ మున్నవర్, గంగాధర్, జాఫర్, శ్రీనివాస్ గౌడ్, మహీందర్, ఎండీ ఇమ్రాన్, ఎండీ సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గోనిగూడలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరించిన సర్పంచ్ బుగ్గ సాలయ్య**

షాద్ నగర్ ప్రతినిధి, ఆగస్టు 15 (తెలుగు జ్యోతి):

నందిగామ మండల పరిధిలోని బుగ్గోనిగూడ గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామ సర్పంచ్ బుగ్గ సాలయ్య ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బుగ్గ సాలయ్య మాట్లాడుతూ, ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పనిచేయాలని కోరారు. గ్రామ అభివృద్ధికి అందరి సహకారం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండి నీలమ్మ రాజు ముదిరాజ్, ఉప సర్పంచ్ బేబీ అనిల్, సింగిల్ విండో డైరెక్టర్ బుగ్గ శివశంకర్, వార్డు సభ్యులు బుగ్గ భాస్కర్, బండి విజయ, బుగ్గ నవనీత, బుగ్గ ప్రభాకర్, బుగ్గ మాధవి, బుగ్గ రమేష్, రెడ్డేమోని ధనాకర్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ బుగ్గ నరసింహ, మాజీ వార్డు సభ్యుడు రెడ్డేమోని శేఖర్, ఆర్. నరసింహ, బుగ్గ శ్రావణ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు గుల్ల రామచంద్ర, బండి రవి, ప్రవీణ్, లింగం, శ్రీను, రమేష్, కుమార్, భాస్కర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌గా "పేడాడ రామ్మోహన్" బాధ్యతల స్వీకరణ

**రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తాను....**

తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:



ఆమదాలవలస మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా జనసేన పార్టీ ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త పేడాడ రామ్మోహన్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమదాలవలస శాసనసభ్యులు, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ పాల్గొని పేడాడ రామ్మోహన్‌కు, డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ కమిటీ ద్వారా రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు, మార్కెటింగ్ సౌకర్యాలు, రైతులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు మార్కెట్ కమిటీలు కీలక పాత్ర పోషించాలని కూన రవికుమార్ పేర్కొన్నారు. ఆమదాలవలస మార్కెట్ కమిటీ అభివృద్ధికి, రైతులకు అందుబాటులో ఉండేలా సేవలను బలోపేతం చేసేందుకు చైర్మన్ పేడాడ రామ్మోహన్ చొరవ చూపాలని ఆకాంక్షించారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం పేడాడ రామ్మోహన్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని మార్కెట్ కమిటీని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, మార్కెట్ కమిటీ అధికారులు, సిబ్బంది, రైతులు, అభిమానులు తదితరులు పాల్గొని నూతన చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

# కుత్బుల్లాపూర్ ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

తెలుగు జ్యోతి న్యూస్ కుత్బుల్లాపూర్ : ఆగస్టు 15

కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ ప్రెస్‌క్లబ్ ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా, దేశభక్తి ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించడంతో ప్రెస్‌క్లబ్ ఆవరణ దేశభక్తి నినాదాలతో మార్మోగింది. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు.వేడుకలకు ప్రెస్‌క్లబ్ సభ్యులు, పాత్రికేయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సామాజిక కార్యకర్తలు, యువత, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను కొనియాడుతూ పలువురు ప్రసంగించారు. దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, భగత్‌సింగ్ తదితర మహనీయులు చేసిన పోరాటాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

### త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం

దేశానికి స్వాతంత్ర్యం ఒక్కరోజులో లభించలేదని, ఎన్నో దశాబ్దాల పాటు సాగిన పోరాటాలు, వేలాది మంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, బలిదానాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్ర్యం లభించిందని వక్తలు పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి



ఒక్కరిపై ఉందన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా పాత్ర అత్యంత కీలకమని, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో పాత్రికేయులు కీలక బాధ్యత నిర్వహిస్తున్నారని పలువురు అభిప్రాయపడ్డారు. దేశ అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక సమానత్వం, శాంతి, సౌభ్రాతృత్వం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

### దేశభక్తి నినాదాలతో మార్మోగిన ప్రెస్‌క్లబ్

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా దేశభక్తి గీతాలు, జాతీయ నినాదాలతో ప్రెస్‌క్లబ్ ఆవరణ సందడిగా మారింది. చిన్నారులు, యువత ఉత్సాహంగా పాల్గొని జాతీయ జెండాలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వందేమాతరం, భారత్ మాతాకీ జై నినాదాలతో ప్రెస్‌క్లబ్



పరిసరాలు మార్మోగాయి.ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులను, సామాజిక సేవకులను, వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారిని సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం పాల్గొన్న వారికి స్వీట్లు పంపిణీ చేశారు.

### భావితరాలకు దేశభక్తి స్ఫూర్తి అందించాలి

దేశ స్వాతంత్ర్య విలువలను కాపాడటంతో పాటు భావితరాలకు దేశభక్తి స్ఫూర్తిని అందించాల్సిన అవసరం ఉందని నిర్వాహకులు తెలిపారు. కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ భారతీయులుగా ఐక్యంగా ముందుకు సాగాలని, దేశ సమగ్రతను కాపాడేందుకు కృషి చేయాలని కోరారు.

కుత్బుల్లాపూర్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జర్నలిస్టులు, స్థానికులు, ప్రజాప్రతినిధులు, నాయకుల సమక్షంలో ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి. చివరగా జాతీయ సమైక్యత, దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన పాస్టర్స్ ఫెలోషిప్ అండ్ కడవరి విజ్ఞాపన ఉద్యమ దైవసేవకులు...

ముష్టికుంట్ల షిలోహు వర్షిప్ సెంటర్‌లో భక్తిశ్రద్ధలు,దేశభక్తి భావనలతో మిన్నంటిన వేడుకలు...

బోనకల్ ఖమ్మం జిల్లా ఆగస్టు 15
తెలుగు జ్యోతి ప్రతినిధి:



80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభసందర్భాన్ని పురస్కరించుకుని బోనకల్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ మరియు కడవరి విజ్ఞాపన ఉద్యమ దైవసేవకుల ఉమ్మడి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.ముష్టికుంట్ల గ్రామంలోని షిలోహు వర్షిప్ సెంటర్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి పాస్టర్ భరత్ కుమార్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా దైవసేవకులు మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశ సౌభాగ్యం, అభివృద్ధి మరియు ప్రజల శ్రేయస్సును కోరుతూ ప్రత్యేక విజ్ఞాపన ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బోనకల్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ ప్రతినిధులు మరియు ఖమ్మం జిల్లా సమన్వయకర్తలు విశేషంగా పాల్గొన్నారు.మండల అధ్యక్షులు మోహన్ మండల సెక్రెటరీ జాకబ్,మండల ట్రెజరర్ దినకర్,మండల వైస్ ప్రెసిడెంట్ నరేష్,మండల జాయింట్ సెక్రెటరీ అబ్రహం,ప్రచార కర్త తిమోతి 108 ఖమ్మం జిల్లా సమన్వయకర్తలు పాస్టర్ పి. రాజరత్నం, పాస్టర్ బి. ఎర్నెస్ట్ పాల్ ఈ వేడుకల్లో మండలంలోని దైవసేవకులు, విశ్వాసులు మరియు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధికి, శాంతిభద్రతలకు కట్టుబడి ఉండాలని నాయకులు పిలుపునిచ్చారు.

# కొత్తూరు మండలంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు









పెంజర్లలో క్రీడా విజేతలకు నగదు బహుమతులు..
మక్తగూడ పాఠశాలకు 20 కుర్చీలు..గూడూరు, మల్లాపూర్‌లో దేశభక్తి నినాదాలు

షాద్ నగర్ ప్రతినిధి ఆగస్టు ఆగస్టు 15 (ప్రజా జ్యోతి):

భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కొత్తూరు మండలంలోని వివిధ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు జాతీయ జెండాలను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఐక్యత, సమగ్రతను ఆయన అన్నారు పెంజర్ల గ్రామంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సీఎం కప్ క్రీడా పోటీల్లో మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన గ్రామానికి చెందిన క్రీడాకారులు, విద్యార్థులకు తన సొంత నిధుల నుంచి ప్రోత్సాహక నగదు బహుమతులను అందజేశారు.గతంలో ఇచ్చిన మాట ప్రకారం విజేతలకు నగదు బహుమతులు అందజేయడంతో సర్పంచ్ జగన్‌ను గ్రామస్తులు అభినందించారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు తనవంతు సహకారం అందిస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శంతన్ రెడ్డి, కార్యదర్శి గౌస్, మాజీ హెచ్ఎం కృష్ణారెడ్డి, వార్డు సభ్యులు రాముట్ల రాములు, దేశాల శారద జైపాల్, మైబూజీ, వేదాంత చారి, కావలి శేఖర్, ఆర్భాస్, మంద మాధవి, మాధవి, డీలర్ రాజేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### మక్తగూడలో పాఠశాలకు 20 కుర్చీలు

మక్తగూడలో సర్పంచ్ బోకుల శ్రీరాములు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సర్పంచ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పెద్దగుట్ట తండాకు చెందిన శ్రీను నాయక్ తన సొంత నిధులతో స్థానిక పాఠశాలకు 20 కుర్చీలను అందజేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీరాములు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. మహనీయుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధికి కృషి చేయాలని, దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు యువత బాధ్యతాయుతంగా ముందుకు సాగాలని ఆయన తెలిపారు.కార్యక్రమంలో కార్యదర్శి లావణ్య, ఉపసర్పంచ్ రాములు గౌడ్, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ రాందాస్ నాయక్, నాయకులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### త్యాగాల ఫలితమే స్వాతంత్ర్య భారత్

గూడూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే నేడు స్వేచ్ఛా భారతదేశంలో జీవిస్తున్నామని అన్నారు.దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని సూచించారు. దేశ అభివృద్ధిలో యువత, విద్యార్థులు బాధ్యతాయుతంగా భాగస్వాములు కావాలని అన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### మహనీయుల త్యాగాలను గుర్తుంచుకోవాలి

మల్లాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి స్వేచ్ఛను అందించిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని అన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే ప్రతి పౌరుడు తన బాధ్యతను నిజాయితీగా నిర్వర్తించాలని, యువత దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావంతో ముందుకు సాగాలని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి విక్రం రెడ్డి, ఉపసర్పంచ్ స్వరూప, వార్డు సభ్యులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ రవాణా వ్యవస్థ మెరుగుదల ప్రభుత్వ ప్రాధాన్యత...డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు...







రవాణా మెరుగుదలతో అభివృద్ధికి ఊతం...
బోనకల్ మండలంలో రూ. 7.66 కోట్లతో పలు పనులకు డిప్యూటీ సీఎం శంఖుస్థాపన..

బోనకల్ ఖమ్మం జిల్లా ఆగస్టు 15 తెలుగు జ్యోతి ప్రతినిధి:

గ్రామీణ రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం, గ్రామీణ ప్రాంతాల రూపురేఖలను మార్చడమే లక్ష్యంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు శనివారం పలు కీలక అభివృద్ధి పనులకు వేడుకగా శంఖుస్థాపనలు చేశారు.బోనకల్ మండలంలో రూ. 7.66 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ముఖ్యమైన అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి శంకుస్థాపనలు చేశారు.బోనకల్ మండలం చొప్పకట్లపాలెం గ్రామం నుండి దబ్బాకుపల్లి గ్రామం వరకు రూ. 4 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న బీటీ లింక్ రోడ్డు పనులకు, చొప్పకట్లపాలెం ఎస్సీ కాలనీలో రూ. 1.06 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత రహదారుల (ఇంటర్నల్ సీసీ రోడ్లు) మరియు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. బీటీ రోడ్డు నిర్మాణంతో గ్రామాల మధ్య రాకపోకలు సులభతరం కానున్నాయి. అనంతరం రామాపురం గ్రామం నుండి పాతర్లపాడు వరకు రూ. 2.60 కోట్ల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు కూడా డిప్యూటీ సీఎం కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచుతామని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రహదారుల నిర్మాణంతో గ్రామాలకు మెరుగైన రవాణా వసతులు అందుబాటులోకి వస్తుండటంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు,మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు ,స్థానిక సర్పంచులు,పిఆర్ ఎస్ ఈ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ ఈ యుగంధర్ రావు, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 12 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత పునః ప్రారంభమైన పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...

గార్లపాడులో కన్నులపండువగా 80వ స్వాతంత్ర్య దినోత్సవం!..

బోనకల్ ఖమ్మం జిల్లా ఆగస్టు
15 తెలుగు జ్యోతి ప్రతినిధి:

ఒకప్పుడు మూతపడి మూగబోయిన ఆ బడి ఆవరణ మళ్లీ పిల్లల కేరింతలు, దేశభక్తి నినాదాలతో పులకించిపోయింది. దాదాపు 12 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత పునఃప్రారంభమైన పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గ్రామస్తులందరూ కలిసి ఒక పండుగలా ఘనంగా నిర్వహించుకున్నారు.?బోనకల్ మండల విద్యాశాఖ అధికారి శ్రీ దామాల పుల్లయ్య ప్రత్యేక కృషి, గ్రామస్తుల సమష్టి పట్టుదల మరియు (చైల్డ్ రైట్స్ అండ్ యు) సంస్థ ప్రతినిధుల నిరంతర సమన్వయంతో ఈ విద్యాసంవత్సరంలో ఈ పాఠశాల తిరిగి తెరుచుకుంది. బడి పునఃప్రారంభమైన తర్వాత వచ్చిన మొదటి జాతీయ పండుగ కావడంతో ఊరంతా ఏకమై వేడుకల్లో పాల్గొంది.కార్యక్రమం ప్రారంభంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం విద్యార్థులు ఆలపించిన దేశభక్తి గీతాలు, జాతీయ నాయకుల రూపధారణలు గ్రామస్తులను విశేషంగా



అలరించాయి.ఇన్నేళ్ల తర్వాత తమ సొంత ఊరి బడిలో జెండా ఎగరడం చూసి తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు.ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ, "మన ఊరి పాఠశాల మళ్లీ తెరుచుకోవడం అంటే కేవలం ఒక భవనం తెరవడం కాదు మన పిల్లల భవిష్యత్తుకు కొత్త ఆశలు, సరికొత్త అవకాశాల తలుపులు తెరుచుకోవడమే" అని హర్షం వ్యక్తం చేశారు. ఊరి పిల్లలు చదువు కోసం పక్క ఊళ్లకు వెళ్లే తిప్పలు ఇక తప్పాయని ఆనందం వెలిబుచ్చారు. పాఠశాలకు పూర్వవైభవం తీసుకురావడమే కాకుండా, మన పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా ఊరిలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఈ చారిత్రాత్మక ఘట్టంలో గ్రామ సర్పంచ్ టి.లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ జీ.రాజారావు,పంచాయతీ సెక్రటరీ సమత, ఉపాధ్యాయురాలు అనిత మేడం, వీ. కరుణ, అంగన్‌వాడీ టీచర్ అరుణ, ఆశా కార్యకర్త అలివేలులతో పాటు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు (జి ఎస్ టి) ఆవరణంలో....

తెలుగు జ్యోతి న్యూస్
ఆమదాలవలస నియోజకవర్గం:



ఆమదాలవలస మండలంలో ఉన్న వస్తువులు మరియు సేవల పన్ను (జి ఎస్ టి) ఆవరణంలో భారతదేశం ఆగస్టు 15, 2026 శనివారం రోజున తన 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ సి టి ఓ రమణమూర్తి మాట్లాడుతూ బ్రిటీష్ పాలన నుండి విముక్తి పొంది దేశం 79 సంవత్సరాలు పూర్తి చేసుకుని, 80వ సంవత్సరంలోకి అడుగుపెట్టేమని అన్నారు.దేశం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ఈ పవిత్ర దినాన జాతి స్మరించుకుందిదేశం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ఈ పవిత్ర దినాన జాతి స్మరించుకుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ లో ఉన్న సిబ్బంది అలాగే కింద ఉన్న వ్యాపారస్తులు పాల్గొన్నారు.

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక


# 80వ స్వాతంత్ర వేడుకలు నిర్వహించిన టిఆర్ఎస్ నాయకులు





అమరవీరుల స్థూపం జాతీయ జెండా ఎగరవేసిన బిఆర్ఎస్ నాయకులు

నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి ఆగస్టు 15

సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నిజాంపేట్ సర్కిల్ ప్రగతి నగర్ మూడు కోతుల బొమ్మ చౌరస్తా అమరవీరుల స్థూపం , జగన్ స్టూడియో సర్కిల్, చత్రపతి శివాజీ పార్క్, గవర్నమెంట్ జడ్పీహెచ్ హై స్కూల్ ,సాయి నగర్ కమిటీ హాల్ మరియు గవర్నమెంట్ స్కూల్ రాజీవ్ గృహకల్ప లలో 80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా నిజాంపేట సర్కిల్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్ , మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ , మాజీ కార్పొరేటర్లు కాసాని సుధాకర్ , బాలాజీ నాయక్ నిజాంపేట సర్కిల్ బి ఆర్ ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ సాంబశివరెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్ , సిద్దిక్ బాయ్, దూసకంటి వెంకటేష్, కెసిఆర్ వీరాభిమాన సంఘం అధ్యక్షులు ఉద్యమకారులు జలగం చంద్రయ్య, రామనర్సయ్య, తోట బిక్షపతి, మహబూబ్, నిరుడు యాదగిరి ,జహంగీర్ బాయ్, షకీల్ బాయ్, సంఘం నర్సింగ్ యాదవ్, రాజు ,నరేందర్, కురుమూర్తి, అంజన్ కుమార్ యాదవ్, శివ, రమాకాంత్ రెడ్డి, రవీందర్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, అభిషేక్, మహేష్ ,కృష్ణారెడ్డి ,సతీష్, జయరాజు, మోహన్ కృష్ణ, సుధాకర్,



ప్రవీణ్, పవన్, ప్రదీప్, మహిళా నాయకులు శ్రీమతి లలిత రెడ్డి అంజలి పాటిల్, భారతి, నర్మదా , స్వర్ణకుమారి, సుకన్య, రమాదేవి తదితరులు పాల్గొన్నారు

## కొత్తూరు, నందిగామ మండలాల్లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన ఐటీ శాఖ మంత్రి శ్రీధర్, ఎమ్మెల్యే విర్ల పల్లి శంకర్




అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

షాద్‌నగర్ ప్రతినిధి, ఆగస్టు 15 (తెలుగు జ్యోతి):

కొత్తూరు, నందిగామ మండలాల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కలిసి పంపిణీ చేశారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో నందిగామ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దేపల్లె కుమార్ గౌడ్, సహకార సంఘం చైర్మన్ పసుల బుచ్చయ్య, సర్పంచులు గొర్లపల్లి అశోక్, కొమ్ము కృష్ణ, నందిగామ మండల ఉపసర్పంచుల సంఘం అధ్యక్షుడు ఆవుల మంద శివశంకర్, నందిగామ మండల్ డీలర్ల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, నందిగామ మండల డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు చేగూర్ రేషన్ డీలర్ యం. శ్రీనివాస్ గౌడ్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బండోనిగూడ, నర్సప్పగూడలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




అమరవీరుల త్యాగాలు మరువలేనివి: సర్పంచులు జెట్ట కుమార్ కుర్మా, కోడి చేర్ల రాజేశ్వరి శ్రీనివాస్

షాద్‌నగర్ ప్రతినిధి, ఆగస్టు 15 (తెలుగు జ్యోతి):

నందిగామ మండల పరిధిలోని బండోనిగూడ, నర్సప్పగూడ గ్రామాల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల పంచాయతీ కార్యాలయాల ఆవరణలో జాతీయ పతాకాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధులు, అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు.

**బండోనిగూడలో జాతీయ పతాకావిష్కరణ**

బండోనిగూడ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామ సర్పంచ్ జెట్ట కుమార్ కుర్మా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధులు, అమరవీరులు తమ ప్రాణాలను త్యాగం చేయడం వల్లే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. వారి త్యాగాలు, సేవలను దేశ ప్రజలు ఎప్పటికీ మరువలేరని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, సోదరభావం, దేశభక్తి భావాలను పెంపొందించుకుంటూ దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాము నాయక్, వార్డు సభ్యులు జాలగూడెం శ్రీశైలం, ఎత్తిన చంద్రకళ, జాలగూడెం సరిత, బాగోళ్ల కుమార్, జాలగూడెం నవ్య, పట్నం రత్నం, బక్కని నవీన్, మాజీ వార్డు నెంబర్ బండ నరసింహ, ఆర్‌కె, కుమార్, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కూతురు బుచ్చయ్య, ఉపాధ్యాయుడు పాండు, గ్రామ కమిటీ అధ్యక్షుడు బొక్కల యాదయ్య, జాలగూడెం రాజు, తిరుపతయ్య, బీజేపీ నాయకుడు యాదయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి, మాజీ వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

**నర్సప్పగూడలో జాతీయ పతాకావిష్కరణ**

నర్సప్పగూడ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో గ్రామ సర్పంచ్ కోడిచెర్ల రాజేశ్వరి శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకున్నారు. దేశ అభివృద్ధితో పాటు గ్రామ ప్రగతికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సిద్దయ్య, పాలకవర్గ సభ్యులు, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, పంచాయతీ కార్యదర్శి, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ ప్రముఖులు, యువకులు, యువజన సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వెల్లంపల్లి శ్రీనివాసరావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తన్నీరు నాగేశ్వరరావు...



ఎన్టీఆర్ జిల్లా ఆగస్టు 15 తెలుగు జ్యోతి ప్రతినిధి:

మాజీ మంత్రి విజయవాడ పశ్చిమ నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-చార్జ్ వెల్లంపల్లి శ్రీనివాసరావు జన్మదినం సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎం.పీ.పీ ల సంఘం అధ్యక్షులు మార్కాపూడి గాంధీ, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, కనకదుర్గమ్మ తల్లి దేవస్థానం మాజీ డైరెక్టర్ సారథి, మండల రైతు విభాగ అధ్యక్షులు గూడపాటి శేషగిరిరావు, మండల ఉపాధ్యక్షులు మెట్టు ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## సుఖ్‌దేవ్‌నగర్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

తెలుగు జ్యోతి ఆగస్టు 15 బంజారాహిల్స్ :



సుఖ్‌దేవ్‌నగర్ రోడ్ నంబర్ 4లో పంచ కమిటీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచ కమిటీ పెద్దలు, బస్తీ నాయకులు, స్థానిక బస్తీవాసులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పంచ కమిటీ పెద్ద నీలం నర్సింగరావు జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు. అనంతరం దేశభక్తి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు, బస్తీవాసులు ఉత్సాహంగా పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పంచ కమిటీ సభ్యులు ఎం. రాజలింగం, ఎం. రాజారం, సిహెచ్. మోహన్, ఈ. కిరణ్ కుమార్, జి. మురళీ విజయ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బస్తీ నాయకులు డి. యాదగిరి, కిరణ్ పాల్గొన్నారు

## 276 డివిజన్లో జాతీయ జెండా ఎగరవేసిన అధ్యక్షుడు బొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి

నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి ఆగస్టు 15




నిజాంపేట సర్కిల్‌ప్రగతినగర్ 276 వ డివిజన్ లోని మంకీ సర్కిల్ , అల్లూరి సీతారామరాజు సర్కిల్ ,ఎన్టీఆర్ సర్కిల్, 191 ఎన్టీఆర్ నగర్ కాలనీ, సాయి నగర్ కాలనీ ,కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు బొమ్ము వెంకటేశ్వర రెడ్డి (తాతి రెడ్డి) పాల్గొని జాతీయ జెండాను ఎగరవేశారు .కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు,మహిళా నాయకులకు, యూత్ కాంగ్రెస్ నాయకులకు,స్థానిక ప్రజలందరికీ 80వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో.మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్, మాజీ ఆల్విన్ ఎంప్లాయిస్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేడ శ్రీనివాస్, జి తులసీదాస్,వి రమేష్, వి వి రావు, కె రతన్ రాజు,వి రతన్ రాజు,రామ్ ,కాంగ్రెస్ మహిళ నాయకురాలు రఫియా బేగం,కాంగ్రెస్ నాయకులు ఆలేటి శ్రీనివాస రావు ,దాసరి మహేష్ కుమార్, గూడూరు మురళీకృష్ణ, మర్రెడ్డి ప్రశాంత్ రెడ్డి, డాక్టర్ మద్ది నారాయణ రెడ్డి,మహమూద్, సయ్యద్ రఫత్, జగ్గా మధుసూదన్ రెడ్డి, సురేంద్ర కుమార్ యాదవ్, ఏవి రెడ్డి, పుచ్చకాయల సాంబశివరావు శివకుమార్,మహమ్మద్,గోపిరెడ్డి రవీందర్ రెడ్డి,పాటిబండ్ల హరీష్,మేడ వెంకట్,షేక్ బికిన్న,భాస్కర్ రెడ్డి,బలవంత్ రెడ్డి ,ఎండి వాజిద్,మిట్టూ,మహేష్ కుమార్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, వెంకట్ రావు ,తదితరులు పాల్గొన్నారు.

## గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గౌతమ్ జన్మదిన వేడుకలు..

తెలుగుజ్యోతి, మియాపూర్ ఆగస్టు 15:

మియాపూర్ డివిజన్ కి చెందిన బిజెపి యువ నాయకులు గౌతమ్ జన్మదిన వేడుకలను రంగా రెడ్డి జిల్లా బిజెపి పార్టీ కౌన్సిల్ మెంబర్ గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శనివారం రోజు మక్తా మహబూబ్ పేట్ లోని ఆయన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. గౌతమ్ ను శాలువా తో సత్కరించి బర్త్ డే కేక్ కట్ చేయించి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు మన్యం యాదవ్, వినోద్, ప్రకాశ్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## చేగుర్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




చేగుర్ సింగిల్ విండో కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన చైర్మన్ పసుల బుచ్చయ్య

షాద్‌నగర్ ప్రతినిధి, ఆగస్టు 15 (తెలుగు జ్యోతి):

నందిగామ మండల పరిధిలోని చేగుర్ గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చేగుర్ సింగిల్ విండో చైర్మన్ పసుల బుచ్చయ్య ఆధ్వర్యంలో సింగిల్ విండో కార్యాలయం ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పసుల బుచ్చయ్య మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని, వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. దేశ అభివృద్ధికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం, సింగిల్ విండో డైరెక్టర్లు అన్నారం నరసింహ గౌడ్, పబ్బే శ్రీశైలం, గుండాల సములయ్య , గుండాల జంగయ్య, మూడవట్ శంకర్, బుగ్గ శివశంకర్, సర్వ గారి శంకరమ్మ, బి రామకృష్ణ, సింగిల్ విండో సి ఓ వెంకటయ్య, చేగుర్ ఉపసర్పంచ్ ఆవుల మంద శివశంకర్, చేగూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పబ్బే సుధాకర్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, విద్యార్థులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## పెంటేలవారిగూడెం లో రావూరి శ్రావణి -- జగదీష్‌ల నిశ్చితార్థంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)...

నవ దంపతులకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలిపిన శాసనసభ్యులు..

వత్సవాయి ఎన్టీఆర్ జిల్లా ఆగస్టు 15 తెలుగు జ్యోతి ప్రతినిధి:




వత్సవాయి మండలం, పెంటేలవారిగూడెం గ్రామంలో రావూరి వెంకటేశ్వర్లు లక్ష్మి దంపతుల రెండవ కుమార్తె శ్రావణికి, జగదీష్‌తో వివాహ నిశ్చితార్థం అత్యంత ఘనంగా జరిగింది. వారి స్వగృహంలో నిర్వహించిన ఈ వేడుకకు స్థానిక శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాబోయే వధూవరులు శ్రావణి, జగదీష్‌లకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అక్షింతలు వేసి వేదమంత్రాల నడుమ ఆశీర్వదించారు. అనంతరం రావూరి కుటుంబ సభ్యులకు, కాబోయే వధూవరులకు తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.?ఈ కార్యక్రమంలో రావూరి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు మరియు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని భావి వధూవరులను ఆశీర్వదించారు. రావూరి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే తాతయ్యకు ఘనంగా స్వాగతం పలికి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# 1000 కోట్లు ఇచ్చిన జగ్గారెడ్డి లాంటి నాయకుడు మనకు దొరకడు.





సంగారెడ్డి సభలో సీఎం రేవంత్ రెడ్డి, జగ్గారెడ్డి పై సీఎం రేవంత్ రెడ్డి కీలక వాక్యాలు.

**రాహుల్ గాంధీ రాముడైతే.. జగ్గారెడ్డి హనుమంతుడు . వారు రాహుల్ గాంధీ చెప్పింది పాటించాలి.**

తెలుగు జ్యోతి పత్రిక 15 ఆగస్టు సంగారెడ్డి ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి పట్టణంలో ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాహుల్ గాంధీ రాముడు అయితే జగ్గారెడ్డి హనుమంతుడు అని కొనియాడారు . జగ్గారెడ్డి లాంటి ప్రజానాయకుడు ప్రజలకు అవసరమన్నాడు. నాకంటే ఎక్కువ ప్రజలకు అందుబాటులో ఉండేది జగ్గారెడ్డి అన్నారు. జగ్గారెడ్డి ఎక్కడ పోటీ చేయాలో రాహుల్ గాంధీ చెప్తారు అన్నారు. రాహుల్ గాంధీ మాటను తూచా తప్పకుండా పాటించే నాయకుడు జగ్గారెడ్డి అని తెలియజేశారు. ఆయనకే మొదటి మార్పులు. జగ్గారెడ్డిని ఓడ కొట్టుకున్న దురద దురదృష్టవంతులు మీరే అని ముఖ్యమంత్రి తెలియజేశారు. జగ్గారెడ్డి లాంటి నాయకుడి ఉన్నందుకు మీరు అదృష్టవంతులు మీరు అన్నారు. జగ్గారెడ్డి లాంటి నాయకుడు 1000 కోట్లు ఇచ్చిన ఇలాంటి నాయకుడు మీకు దొరకడు అన్నారు. అక్కకు ఇచ్చేది అక్కకు ఇస్తా ,జగ్గన్నకు ఇచ్చేది జగ్గన్నకు ఇస్తానన్నారు. కర్ణాటకలోనూ బోసు రాజును మంత్రిని చేసి ఆ తర్వాత ఎమ్మెల్సీ ఇచ్చారు. జగ్గారెడ్డి విషయంలో ఏం జరుగుతుందో నాకు కూడా తెలియదు. ఇది రాహుల్ గాంధీ డిసైడ్ చేస్తాడు అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నేను పోటీ చేయను అని ఇంకోసారి జగ్గారెడ్డి అనొద్దు అన్నారు. జగ్గారెడ్డి ఎక్కడ నుంచి పోటీ చేయాలి అనేది రాహుల్ గాంధీ చూసుకుంటారు అని సీఎం తెలియజేశారు.

# 80 వ స్వాతంత్రం దినోత్సవ వేడుకలు నిర్వహించిన మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు

నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి ఆగస్టు 15

సైబరాబాద్ సర్కిల్ పరిధిలోని నిజాంపేట సర్కిల్ బాచుపల్లి 274వ లో మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు డి.గిరి వర్ధన్ రెడ్డి పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్రమోడీ సారథ్యంలో భారతదేశం అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతూ ప్రపంచంలో ఆర్థిక వ్యవస్థ లో 3వ స్థానానికి దూసుకుపోతుందని ఈ అభివృద్ధిని అడ్డుకొనుటకు శత్రు దేశాలు అమెరికా, చైనా లాంటి దేశాలు భారతదేశంలో అస్థిరిపరుచుటకు కాంగ్రెస్ జనతా పార్టీ ముసుగులో అరాచకం సృష్టించడానికి ఢిల్లీలో చేసిన విశ్వ ప్రయత్నాలను సమర్థవంతంగా తిప్పికొట్టారని తెలియజేస్తూ యువకులు (వఅ ) మరియు తల్లిదండ్రులు సోషల్ మీడియా , చాట్ జిపిటి లాంటి విషయంలో అప్రమత్తంగా ఉండాలని అసత్యాలు మరియు హింసాత్మక ప్రచారాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేయడమైనది. అప్పుడే మన స్వతంత్ర సమరయోధులు బలిదానాలతో వచ్చిన స్వతంత్ర ఫలాలు భావిభారత పౌరులకు అందుతాయన్నారు. అదేవిధంగా ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మోడీ స్వచ్ఛభారత్ స్ఫూర్తితో మున్సిపల్ కార్మికులకు సన్మానించి వారికి




మిఠాయిలను తినిపించడం అయినది. సీనియర్ సిటిజన్స్ కూడా సన్మానించడం అయినది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు వెంకటసుబ్బారావు, చక్రధర్, పద్మ ప్రసాద్, అజయ్ రెడ్డి కృష్ణారెడ్డి కొండమ నాయుడు రవికుమార్ గణేష్ శివకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ సెల్ శేరిలింగంపల్లి అధ్యక్షులు మాదిరెడ్డి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి ఆగస్టు 15:

శ్రామిక శక్తి అవార్డ్ గ్రహీత టి పి సి సి లేబర్ సెల్ శేరిలింగంపల్లి అధ్యక్షులు మాదిరెడ్డి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో హైదర్ నగర్ లోని రామ్ నరేష్ నగర్ కాలనీ లో గల వారి కార్యాలయం వద్ద 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా టి పి సి సి లేబర్ సెల్ తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ నల్లా సంజీవరెడ్డి, టి పి సి సి లేబర్ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరమళ్ళ వీరేందర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ టి పి సి సి లేబర్ సెల్ జనరల్ సెక్రటరీ ముద్దంగుల తిరుపతి లు జెండా వందన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి లేబర్ సెల్ శేరిలింగంపల్లి అధ్యక్షులు మాదిరెడ్డి మోహన్ రెడ్డి తోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు తమ్మలి మాణిక్యం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేరుగు శ్రీనివాస్ రావు, మోహన్ రెడ్డి, సూర్య నారాయణ రెడ్డి శేరిలింగంపల్లి నియోజకవర్గం లేబర్ సెల్ జనరల్ సెక్రటరీ నాగరాజు,



121 డివిజన్ టి పి సి సి లేబర్ సెల్ ప్రెసిడెంట్ ఎసారపు కృష్ణ, 122 డివిజన్ లేబర్ సెల్ ప్రెసిడెంట్ పోసాని శ్రీనివాస్ రావు, 123 ఉమ్మడి హైదర్ నగర్ డివిజన్ లేబర్ సెల్ జనరల్ సెక్రటరీ అశోక్ యాదవ్ , 124 డివిజన్ లేబర్ సెల్ ప్రెసిడెంట్ రవి లతో జి హెచ్ ఎం సి పారిశుధ్య కార్మికులు స్థానిక ప్రజలు ఈ స్వాతంత్ర్య





దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. దేశ స్వతంత్ర్యం కోసం పోరాడి స్వాతంత్ర్యం ను సాధించిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వక్తలు వారి పోరాట స్పూర్తి నీ కొనియాడారు. అలాగే లేబర్ హక్కుల కోసం, వారి సంక్షేమము కోసం టి పి సి సి లేబర్ సెల్ అంకిత భావంతో పని చేస్తుందని దానికి శేరిలింగంపల్లి టిపిసిసి శేరిలింగంపల్లి లేబర్ సెల్ ప్రెసిడెంట్ మాదిరెడ్డి మోహన్ రెడ్డి ఎల్లవేళలా అందుబాటు లో ఉండి సేవలందిస్తారని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# కొత్తూరు, నందిగామ పోలీస్ స్టేషన్లలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ముప్వన్నెల జెండాను ఎగరవేసిన సీఐలు నాగార్జున రెడ్డి, వీరబాబు**

షాద్ నగర్ ప్రతినిధి ఆగస్టు 15 (తెలుగు జ్యోతి):

కొత్తూరు, నందిగామ పోలీస్ స్టేషన్లలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కొత్తూరు పోలీస్ స్టేషన్లో సీఐ నాగార్జున రెడ్డి, నందిగామ పోలీస్ స్టేషన్లో సీఐ వీరబాబు జాతీయ పతాకాలను ఎగరవేశారు. అనంతరం పోలీసు సిబ్బంది ముప్వన్నెల పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశ సేవలో పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారని తెలిపారు.సీఐ వీరబాబు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని అన్నారు. మహనీయుల స్ఫూర్తితో దేశ అభివృద్ధికి



పాటుపడాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు అంకితభావంతో పనిచేస్తున్నారని తెలిపారు. అనంతరం ఇరు పోలీస్ స్టేషన్లలో స్వాతంత్ర్య సమరయోధులు, మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలను ముప్వన్నెల జెండాలు, తోరణాలతో అలంకరించారు. కార్యక్రమాల్లో ఎస్సైలు, ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు, పోలీసు సిబ్బంది




పాల్గొన్నారు. అనంతరం సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..



తెలుగుజ్యోతి, మియాపూర్ ఆగస్టు 15:

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరిం చుకొని అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యం లో ప్రగతి ఎన్క్లేవ్ కమ్యూనిటీ హాల్ , బాలాజీనగర్‌లలో జెండాఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా అట్టేపల్లి రామప్రభు మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ, దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సేవ చేయాలని పిలుపునిచ్చారు. దేశ సమైక్యత, సౌభ్రాతృత్వం, సమగ్రత, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ యువత దేశభక్తి కలిగి భారత దేశ ఔనత్యాన్ని పెంచేలా ముందుకు తీసుకునిపోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి ఎన్క్లేవ్ కాలనీ సభ్యులు అట్టేపల్లి పురుషోత్తం, సమ్మెట ప్రసాద్, నాగరాజ్ అడ్వకేట్, హనుమయ్య చౌదరి, చంద్రహాస్, విశాలాక్షి, వాణి, హారతి, చక్రవర్తి, ఖాజా, దయాకర్, సుమన్, వినీత్, రాములు, రాజేంద్ర ప్రసాద్, నాయుడు, శ్రీరాములు, ఎం.డి. ఓమర్ తదితరులు, బాలాజీ నగర్ కాలనీ సభ్యులు ఎ. సంపత్ కుమార్, జి. రాము యాదవ్, సత్యనారాయణ, వెంకటేష్, సుధీర్ కుమార్, పవన్, చంద్ర పాషా, దివ్యభారతి, రాజ్యలక్ష్మి, జి. రవి తదితరులు పాల్గొన్నారు. అలాగే ఏ ఆర్ పి టీమ్ సభ్యుల సౌజన్యం తో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ పి టీమ్ సభ్యులు, అరేపాగ దేవేందర్, అజయ్ పటేల్, ప్రశాంత్ పటేల్, ప్రవీణ్ పటేల్, తాడికొండ ప్రదీప్, కదారి రాజు, కోటంగారి శ్రీను, ముద్దాపురం సాయి గౌడ్, శేఖర్ ముదిరాజ్, పల్లపు శ్రీను, మంచికలపాటి నరసింహ, కుంచాల తరుణ్, బోస్తు నవీన్, సంపంగి గణేష్, సంపంగి శివ, మహేష్ ముదిరాజ్, సంపంగి హనుమంతు, పవన్ చక్రవర్తి, సంగనమోని మధు, తన్నేరు శ్రీకాంత్, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ నెంబర్ 3 బంజారాహిల్స్ లో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు పాల్గొన్న దొరపల్లి సురేష్.





తెలుగు జ్యోతి ఆగస్టు 15 హైదరాబాద్:

ఈరోజు ఘనంగా స్వతంత్ర దినోత్సవం జరిగిన మన మహనీయ చివరస్తలో 8 సంవత్సరాల స్వతంత్ర దినోత్సవ సందర్భంగా ముఖ్య అతిథులు మన రాములు చాహం కాంగ్రెస్ లీడర్ అదే విధంగా గోషామణి నుంచి ప్రశాంత్ రాజ్ రాజ్ యాదవ్ అదేవిధంగా మహనీయుల ఉత్సవాల కమిటీ అనిల్ గారు స్టేట్ లీడర్ బాలాజీ గోస్వామి గారు ఎమ్మార్పీఎస్ నుంచి రామకృష్ణ గారు జూబ్లీహిల్స్ ఇంచార్జి డిఎస్పి నుంచి ప్రవీణ్ కుమార్ గారు వారితోపాటు ఈ ఘనంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఇంకా మరికొందరు గోవర్ధన్ గారు జూబ్లీహిల్స్ నుంచి అధ్యక్ష వహించిన దూరపల్లి రమేష్ దోరపల్లి సురేష్ మాదిగ చైర్మన్ ఈ మహనీయ చౌరస్తాలో ఇంత ఘనంగా జరిగినందుకు అందరికీ ధన్యవాదాలు జై భీమ్ జై జై భీమ్ జై జీవన్

## ఘనంగా బిజెపి యువనేత గౌతమ్ జన్మదిన వేడుకలు



తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి ఆగస్టు 15:

మియాపూర్ డివిజన్ కి చెందిన బిజెపి యువ నాయకులు గౌతమ్ జన్మదిన సందర్భంగా బిజెపి పార్టీ శ్రేణులతో కలసి బిజెపి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి నియోజక వర్గం ఇంచార్జీ రవికుమార్ యాదవ్ నివాసం కి వెల్లి వారి ఆశీస్సులను అందుకున్నారు. రవికుమార్ యాదవ్ గౌతమ్ ను శాలువా తో సత్కరించి బర్త్ డే కేక్ కట్ చేయించి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్యం యాదవ్, వినోద్, ప్రకాష్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవడంఎంతో సంబరంగా ఉంది







కూకట్పల్లి మాజీ ఎమ్మెల్యే వెంకటేష్ యాదవ్

తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి,ఆగస్టు 15 :

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధి లోని మియాపూర్ బస్ బాడీ యూనిట్ ఎదురుగా నియోజకవర్గ మహిళా శక్తి అధ్యక్షురాలు సంగీత ఆధ్వర్యంలో శనివారం రోజు 80 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన జెండా కార్యక్రమానికి కూకట్పల్లి మాజీ ఎమ్మెల్యే వెంకటేష్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు.ఈ సంద ర్భంగా మాజీ ఎమ్మెల్యే వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ స్వాతంత్రం తీసుకొచ్చేందుకు మన పూర్వీకుల త్యాగఫలమే అని తెలియజేశారు నేటి ప్రభుత్వం ప్రతి ఒక్కరు జాతీయ జెండా పండుగ విధానాన్ని కిందిస్థాయి నుండి ప్రతి ఒక్కరికి తెలియపరచవలసిన బాధ్యత నేటి యువకులు మీడియా రంగాలపై ఉందని తెలియజేశారు. నిరుపేదలైన వారికోసం కాంగ్రెస్ ప్రభు త్వం డబుల్ బెడ్ రూమ్ మరెన్నో పథకాలను తీసుకొచ్చి వారికి అర్హతల ను బట్టి అందించేందుకు కసరత్ చేస్తుం దన్నారు.భారత దేశానికి స్వాతం త్రం వచ్చిన సందర్భంగా జండావందన కార్యక్రంలో మనం అందరం పాల్గొనడం ఆనందంగా ఉందని అలాగే మన వంతు గా చెడు సావసాలకు వ్యసనాలకు బాని సలుగా కావద్దని సమాజంలో డ్రగ్స్ రహిత తెలంగాణ రాష్ట్రమే పోలీస్ వ్యవస్థ తక్షణ కర్తవ్యంగా పనిచేస్తు న్నా యని తెలిపారు. ప్రతిఒక్కరు దేశాన్ని ప్రేమిచాలని ఈ జండా పండుగలో ప్రతి ఒక్కరు పాల్గొని దేశభక్తిని చటాడం ఎంతో సంబరంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో నిజాం పేట్ ఫైనాన్సర్ రవీందర్ రెడ్డి,జర్న లిస్టులు మారుతికుమార్,శేఖర్ యాదవ్,సంగీత,సత్తెమ్మ,నిర్మలమ్మ మియాపూర్ లక్ష్మి, సుభాష్ చంద్రబో స్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న కొలన్ శ్రీనివాసరెడ్డి..



నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి ఆగస్టు 15

నిజాంపేట్ సర్కిల్ నిజాంపేట్ 273 వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ లో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఐతం నరసింహా యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జనరల్ సెక్రటరీ రావురి మౌలేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్య ప్రసాద్, పంగా శ్రీనివాసరావు ,నాని, మధు ఈశ్వరమ్మ, సంగీత, శీను, బేగర కృష్ణ, శంకర్ రెడ్డి, బాలరాజు, కిరణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# చేగూర్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఇండియన్ పెట్రోల్ లి





బంక్ ఆవరణలో జాతీయ జెండా ఎగురవేసిన మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విఠల్ ముదిరాజ్

షాద్‌నగర్ ప్రతినిధి, ఆగస్టు 15 (తెలుగు జ్యోతి):

నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలోని ఇండియన్ పెట్రోల్ బంక్ ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేగూర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విట్టల్ ముదిరాజ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. మహనీయుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఆయన తెలిపారు . దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ యువత బాధ్యతాయుతంగా ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి మోని శేఖర్, చేగుర్ టిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు తుగ్గడం రవి, పెట్రోల్ బంక్ రమేష్, శ్రీ శాంతినికేతన్ ప్రిన్సిపల్ గొల్లపల్లి అంజయ్య, ఎస్ శేఖర్ గౌడ్, గారెల జంగయ్య, ఎన్ జంగయ్య, గారెల గోపాల్, ఆర్ విజయ్ గౌడ్, తుగూడెం సుమన్, లంక పోతుల లింగం గౌడ్, మారేపల్లి వెంకటేష్, మారెపల్లి సాయి, స్థానికులు, పెట్రోల్ బంక్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జెన్-జీ, జెన్-ఆల్ఫా లేబుళ్లు పాశ్చాత్య ధోరణి

**అసోం :** నేటి యువతను 'జెన్-జీ' లేదా 'జెన్-ఆల్ఫా' అంటూ విదేశీ పదాలతో సంబోధించడంపై అసోం ముఖ్యమంత్రి డాక్టర్ హిమంత బిశ్వ శర్మ అసంతృప్తి వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గౌహతి మాట్లాడిన ఆయన, ఇలాంటి వర్గీకరణలు యూరోపియన్ సంస్కృతి నుంచి వచ్చినవని తెలిపారు. మన సమాజంలో పిల్లలను ప్రేమగా 'కొడుకులు, కూతుళ్లు' అని పిలుచుకోవడమే మన భారతీయ సంస్కృతికి, గుర్తింపునకు నిజమైన ప్రతీక అని పేర్కొన్నారు. రాష్ట్రంలో యువత సంక్షేమం, వారి నైపుణ్యాలను మెరుగుపరచడం కోసం ఒక ప్రత్యేక 'యువజన అభివృద్ధి, సాధికారత శాఖ'ను త్వరలోనే అందుబాటులోకి తెస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వెల్లడించారు. మన యువత పాశ్చాత్య భావనల ప్రభావంలో పడకుండా, అసోం సొంత సంస్కృతి, గొప్ప చరిత్ర నుంచి ప్రేరణ పొందుతూ స్వయంసమృద్ధి కలిగిన రాష్ట్ర నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.

ఈ ప్రసంగంలో సీఎం హిమంత బిశ్వ శర్మ మరికొన్ని సంచలన ప్రకటనలు కూడా చేశారు. రాష్ట్రంలో బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టేందుకు నవంబర్ 1వ తేదీ నుంచి నెల రోజుల పాటు పోలీసులు ప్రత్యేక కార్యాచరణ చేపడతారని స్పష్టం చేశారు. అలాగే 2026 నుంచి 2031 మధ్య కాలంలో అసోం మౌలిక వసతుల రంగాన్ని భారీగా ఆధునికీకరించేందుకు రూ. 1.5 లక్షల కోట్ల నిధులను కేటాయించనున్నట్లు ప్రకటించారు. పాలనా సౌలభ్యం కోసం 8 కొత్త సబ్-డిస్ట్రిక్ట్‌ల ఏర్పాటుతో పాటు, ప్రభుత్వ ఉద్యోగి తన మొదటి భార్యకు న్యాయబద్ధంగా విడాకులు ఇవ్వకుండా వదిలేస్తే, అతని నెలవారీ జీతంలో 50 శాతం మొత్తాన్ని నేరుగా ఆ భార్యకే అందజేసేలా చట్టపరమైన నిబంధనలు తీసురానున్నట్లు వెల్లడించారు.

## 'విశ్వగురు' లక్ష్యానికి శత్రు శక్తుల విఘాతం

**నాగ్‌పూర్ :** భారత్‌ను ప్రపంచానికి దిశానిర్దేశం చేసే 'విశ్వగురు'గా నిలిపేందుకు దేశమంతా శ్రమిస్తుంటే, ఆ మహా లక్ష్యానికి విఘాతం కలిగించేందుకు కొన్ని శక్తులు కుట్రపూరితంగా పనిచేస్తున్నాయని ఆర్ఎస్ఎస్ సరసంఘచాలక్ మోహన్ భగవత్ ఆందోళన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నాగ్‌పూర్‌లోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం

# పోలీస్ స్టేషన్ ఆవరణంలో 80వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు



ఆమదాలవలస సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాస నాయుడు మరియు ఎస్ఐ బాలరాజు ఆధ్వర్యంలో

తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:

ఆమదాలవలస పోలీస్ స్టేషన్ ఆవరణంలో 80వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమదాలవలస సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాస నాయుడు మరియు ఎస్ఐ సనపల బాలరాజు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి అనంతరం స్వాతంత్రం దినోత్సవం ప్రాధాన్యతను వివరించారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఈ మహోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాదు,నవ భారత నిర్మాణంలో భాగస్వాములవుతామని ప్రతి పౌరుడు శపథం పూనే పవిత్రమైన సమయం.భరతమాత స్వేచ్ఛా ప్రస్థానం తరతరాల త్యాగాల పునాదులపై నిర్మితమైందని మనకు నిరంతరం గుర్తుచేస్తుంది.ఈ నేపథ్యంలో ఎర్రకోట వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ చేసే ప్రసంగం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి వేదికగా స్మార్ట్ రేషన్ కార్డులు, మహనీయుల విగ్రహావిష్కరణ.

సంగారెడ్డి పట్టణానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్వాగతం పలికిన తూర్పు నిర్మల జగ్గారెడ్డి.. రాష్ట్ర మంత్రులు.

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు తూర్పు జయప్రకాశ్ రెడ్డి.

ఆహార భద్రతకు స్మార్ట్ భరోసా సంగారెడ్డి నుంచి కార్డుల పంపిణీ..

తెలుగు జ్యోతి దినపత్రిక 15 ఆగస్టు సంగారెడ్డి ప్రతినిధి.



కంది ఐఐటి హైదరాబాద్ లో ఏర్పాటుచేసిన హెలిపాడ్ వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రి కి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. అక్కడ నుంచి సంగారెడ్డి ఐబి గెస్ట్ హౌస్ వద్ద జగ్గారెడ్డి, నిర్మల జగ్గారెడ్డి గారు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జవహర్లాల్ నెహ్రూ, రాజీవ్ గాంధీ లా విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మంత్రతో , పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం అక్కడి నుంచి అంబేద్కర్ స్టేడియంలో సభ ప్రాంగణానికి చేరుకున్నారు. అక్కడ ఏర్పాటుచేసిన ప్రధాన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, దామోదరా రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి జిల్లా ఇన్చార్జి మంత్రి, మరియు ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు , కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ వేదిక పైనుంచి ప్రభుత్వ0 అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, నియోజకవర్గాల అభివృద్ధి పనులపై చర్చించారు. గత పది ఏళ్లలో అప్పటి కెసిఆర్ ప్రభుత్వం పేద ప్రజలను విస్మరిస్తే సీఎం రేవంత్ రెడ్డి లక్షలాది మంది పేద కుటుంబాలకు నూతన రేషన్ కార్డులను అందించిన విషయం గుర్తు చేశారు. సంగారెడ్డి జిల్లాలోని కొంతమందికి సీఎం చేతుల మీదుగా నూతన స్మార్ట్ రేషన్ కార్డులను అందించడం జరిగింది. కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను, ప్రజలను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి చేసిన దిశా నిర్దేశం సభలో విశేష ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, అసెంబ్లీ ఇన్చార్జిలు, ప్రజా ప్రతినిధులు, చైర్మన్లు, అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు డ్వాక్రా గ్రూపు మహిళా సోదరిమణులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించిన మాజీ ఆల్విన్ ఉద్యోగులు






నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి ఆగస్టు 15

నిజాంపేట సర్కిల్ ప్రగతి నగర్ 276వ డివిజన్ఎన్టీఆర్ పార్క్ ఆల్విన్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ ఆల్విన్ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘం అధ్యక్షుడు త్రివర్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆల్విన్ మాజీ ఉద్యోగులు, ప్రగతి నగర్ నివాసితులు , సంక్షేమ బృంద సభ్యులు గౌరవపూర్వకంగా జాతీయ జెండాకు వందనం సమర్పించారు. ఈ ఆనందకరమైన సందర్భాన్ని పురస్కరించుకుని మిఠాయిలు పంపిణీ చేశారు. ఇక్కడ నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో దాదాపు మాజీ ఆల్విన్ ఉద్యోగుల సభ్యులు 129 మంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ ఆల్విన్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లికార్జునరావు, మహమ్మద్ అబ్దుల్ నబీ, కేవీ కృష్ణంరాజు, ఆర్ సతీశ్ బాబు, జి.సారయ్య, వివి రావు, ఎస్ బలవంత్ రెడ్డి, వీ రమేష్ ,కే నరసింహులు, లక్ష్మణ్ రావు ,బి నారాయణ గౌడ్, జి రాములు, జి శ్రీనివాసరావు, కె రాములు, వై సహదేవరావు తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి

నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి ఆగస్టు 15





నిజాంపేట సర్కిల్ బండారి లేఔట్ 275 వ డివిజన్ రాజీవ్ గృహకల్పలో రిపోర్టర్ వీవీఆర్ ప్రసాద్, శేషు ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన 80వ స్వతంత్ర వేడుకలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ప్రజలందరికీ 80 స్వాతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ఎంతోమంది త్యాగ ఫలితమే మనకు స్వాతంత్రం లభించిందన్నారు. స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను లెక్కచేయకుండా పోరాడారని వారి బలిదానంతోనే మనకు స్వాతంత్రం వచ్చిందన్నారు. మనం స్వాతంత్రం కోసం పోరాడిన వారిని స్వాతంత్ర దినోత్సవము రోజు స్మరించుకోవా లన్నారు.ఈ కార్యక్రమంలో రాజీవ్ గృహకల్ప వాసులు రమణబాబు, ప్రభాకర్ రెడ్డి, కిరణ్ గౌడ్, మురళి చారి, గణేష్ చారి, రామారావు, నర్సింగ్, వెల్డింగ్ రమేష్, తదితరులు పాల్గొని జాతీయ జెండాకు వందనం సమర్పించారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223